# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 92 గురువారం 01-01-2026 పేజీలు : 4 వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను


- జిల్లా బ్యూరోలు

- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349
















# నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ వార్షిక నివేదిక-2025 ను వెల్లడించిన...

జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్...



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా: - నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ వార్షిక నివేదిక 2025 ను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ వెల్లడించారు. జిల్లాలో 2024 సంవత్సరంతో పోలిస్తే 2025 సంవత్సరంలో స్వల్పంగా నేరాలు పెరిగాయని. ఇందులో ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు 5%, తీవ్రమైన నేరాలు 2%, దొంగతనాలు 26% తగ్గాయని తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో మొత్తం 4138 క్రిమినల్ కేసులు నమోదయాన్ని వెల్లడించారు. మహిళల భద్రత కోసం జిల్లా షీ టీమ్ పనిచేస్తుందని వీటి ద్వారా ఇప్పటివరకు 138 కేసులు రాగా వాటిలో 101 కౌన్సిలింగ్ ఇచ్చి మిగతా 37 కేసు నమోదు చేసి పరిష్కరించామని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ మరియు ఆపరేషన్ స్మైల్ ప్రోగ్రాం ద్వారా జిల్లాలో 60 మంది బాలురు,3 బాలికలను సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పగించాము. జిల్లాలో ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య భారీగా పెరిగిందని వాటి నివారణకు అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో బ్లాక్ స్పాట్స్ గుర్తించి సూచిక బోర్డులను ఏర్పాటు చేసాం. ఈ సంవత్సరం ప్రజలు పోగొట్టుకున్న 1874 మొబైల్స్ లలో సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసిన బాధితుల ఫోన్లను ట్రేస్ చేసి 796 ఫోన్ లను రికవరీ చేసి జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధితులకు అందజేశాము. టాస్క్ ఫోర్స్ టీం ద్వారా జిల్లాలో గంజాయి అక్రమ రవాణాలను నిరోధిస్తూ ఈ సంవత్సరం 9 గంజాయి కేసులు నమోదు చేసి 1.901 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని 32 మందిని అరెస్టు చేయడం జరిగింది. ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టంగా నిర్మూలిస్తూ ప్రభుత్వ ఇసుక పాలసీని అమలు చేస్తూ ఈ సంవత్సరం అక్రమంగా ఇసుక తరలించిన 240 మందిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసి 148 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సంవత్సరం 97,650 మోటార్ ట్రాన్స్పోర్ట్ చట్టం ఉల్లంఘన చాలానాలు నమోదు చేసి 3,55,27,430 జరిమానాలు విధించడం జరిగింది. జిల్లాలో గత సంవత్సరం 145 దొంగతనాల కేసులు నమోదు కాగా ఈ సంవత్సరం కేవలం 129 కేసులు నమోదు అయ్యాయి ఇందులో 98 కేసులను ఛేదించి 78 లక్షల రూపాయల సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. గతేడాది వరకు 1769 జిల్లాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని.ఈ సంవత్సరం 849 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంచామని తెలిపారు .జిల్లాలో ఈ సంవత్సరం పండుగల బందోబస్తు, పెద్ద జాతరులైన దక్షిణ భారత అమర్నాథ్ యాత్రగా పిలువబడే సలేశ్వరం, సింగోటం, సిరిసనగండ్ల జాతరల బందోబస్తును పటిష్టంగా నిర్వహించామన్నారు. ప్రజాప్రతినిధుల ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రతిష్ట భద్రత ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాల్లో జరిగిన అతిపెద్ద ప్రమాదం ఎస్ఎల్ బి సి టన్నెల్ లో మరణించిన 8 మంది మృతదేహాలు వెలికితీతలో జిల్లా పోలీస్ శాఖ నిర్వీర్యయంగా పని చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు డిఎస్పీలు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాసులు, సిఐలు అశోక్ రెడ్డి, మహేష్, నాగార్జున, కనకయ్య, ఉపేందర్ రావ్, ఆర్ఐలు జగన్, రాఘవరావు. జిల్లాలో ఉన్న అందరూ ఎస్ఐలు మరియు అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి క్లబ్ క్యాలండర్ ఆవిష్కరణ...

ముఖ్య అతిధిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ జూలూరి రమేష్ బాబు

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి: - మంగళవారం రోజున శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం కల్వకుర్తి లో వాసవి క్లబ్ కె సి జి ఎఫ్ కల్వకుర్తి మరియు వాసవి వనిత క్లబ్ కల్వకుర్తి 2026 నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరించడం జరిగింది.ముఖ్య అతిధిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ జూలూరి రమేష్ బాబు మరియు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ సెక్రటరీ కల్వ హరికృష్ణ, క్యాబినెట్ ట్రెజరర్ చిదిరె శ్రీనివాసులు, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ కలిమిచర్ల గోపాల్, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ చిగుళ్లపల్లి శ్రీధర్, క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ గుగ్గిళ్ళ శంకర్, జోన్ చైర్మన్ బాదం రాఘవేందర్, దాచేపల్లి మనోహర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. 2026 సంవత్సరానికి నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు బాదం హరీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఈరోజు వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ముఖ్య అతిథి రమేష్ బాబు చే క్యాలండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ గోవిందు సంతోష్ కోశాధికారి మాచిపెద్ది రవికుమార్ వనిత క్లబ్ అధ్యక్షురాలు బాదం సాయి లక్ష్మి, ప్రధాన కార్యదర్శి గోవిందు మౌనిక, కోశాధికారి మాచిపెద్ది కల్పన, ఆర్యవైశ్య సంఘం కల్వకుర్తి మండల అధ్యక్షులు గంధం కిరణ్ ప్రసాద్, అవోప అధ్యక్షులు కలిమిచర్ల రాఘవేందర్, కల్వ రమేష్, పిఎస్ఎన్ గుప్తా, గుబ్బ కిషన్, గుబ్బ ప్రభాకర్ మరియు వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




# నూతన సంవత్సరం వేడుకల వేళ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి.....

నూతన సంవత్సరం శుభాకాంక్షల పేరుతో వచ్చే ఫేక్ ఫైళ్లను ఓపెన్ చేయవద్దు...

జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా: - నూతన సంవత్సరం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా ప్రజలలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు సైబర్ నేరాలపై హెచ్చరిక వీడియోను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ మాట్లాడుతూ, నూతన సంవత్సరం శుభాకాంక్షల పేరుతో మనకు తెలిసిన వ్యక్తుల నుంచైనా, అపరిచితుల నుంచైనా వచ్చే మెసేజీలలో ఫేక్ ఫైళ్లు జతచేసి పంపే అవకాశం ఉందని, వాటిని ఓపెన్ చేయడం వల్ల ప్రజలు సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఉన్నట్లు హెచ్చరించారు.ప్రత్యేకంగా .హ్యాపీ న్యూ ఇయర్ , “నూతన సంవత్సరం శుభాకాంక్షలు” వంటి సందేశాలతో పాటు ఫేక్ ఫైల్ లేదా లింక్ వచ్చినట్లయితే వాటిని వెంటనే ఓపెన్ చేయకుండా పరిశీలించాలని సూచించారు. అలాంటి ఫైళ్లను ఓపెన్ చేస్తే మొబైల్ ఫోన్‌లోని వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లే ప్రమాదం ఉందని తెలిపారు.ఇలాంటి సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి లేదా 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా, జాగ్రత్తగా జరుపుకోవాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.






# సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కలిసిన..




తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు కాయితి ఆశాదీప్ రెడ్డి

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి తెలంగాణ: - తెలంగాణ ప్రభుత్వ సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని సర్పంచుల సంఘం అధ్యక్షులు కాయితి ఆశాదీప్ రెడ్డి గారు హైదరాబాదులోని ఆయన నివాసంలో బుధవారం రోజు మర్యాద పూర్వకంగా కలిశారు,ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఆశాదీప్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా వేం నరేందర్ రెడ్డి సత్కరించారు.ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి అన్ని రంగాల్లో గ్రామాలని అభివృద్ధి చేయాలనీ సూచించారు,ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితి సాయి రెడ్డి,మాడ్గుల గ్రామ సర్పంచ్ రజిత దేవేందర్ గౌడ్, మాడ్గుల ఉప సర్పంచ్ శరత్ రెడ్డి, లింగారెడ్డిపల్లి సర్పంచ్ అన్వార్ పాషా, తాంద్ర గ్రామ ఉప సర్పంచ్ ఎట్టి సరిత విజయ్, గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన..

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీ.శే.కీమ్యా నాయక్ గ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన..
- టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: - బుధవారం వెల్దండ మండలం,రావిచెట్టు బావి తండాకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీ.శే.కీమ్యా నాయక్ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,కీమ్యా నాయక్ గారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీను నాయక్,ప్రదీప్ నాయక్, సందీప్ నాయక్,మోహన్ నాయక్ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్, కొండల్ యాదవ్,యాదయ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# అల్వాల్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సజీవ దహనం కేసు..



జగిత్యాలలో జరిగిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పవన్ కుమార్ సజీవ దహనం కేసులో జగిత్యాల కోర్టు సంచలన తీర్పు ప్రకటించింది. ఈ కేసులో పవన్ కుమార్ సతీమణితో పాటుగా ఐదుగురు మహిళలకు జీవిత ఖైదు విధించింది. ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా కూడా విధిస్తూ న్యాయమూర్తి తీర్పును ప్రకటించారు. 2020 అక్టోబర్ నెలలో ఈ ఘటన చోటుచేసుకోగా.. చేతబడి అనుమానంతో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను పెట్రోల్ పోసి తగలబెట్టడం సంచలనం రేపింది. అల్వాల్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సజీవ దహనం కేసులో జగిత్యాల జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మృతుడు పవన్ కుమార్ భార్యతో పాటుగా మరో ఐదుగురు మహిళలకు జగిత్యాల జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది. ఈ మేరకు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. సుమారుగా ఐదేళ్ల కిందట 2020 అక్టోబర్ నెలలో జరిగిన ఈ ఘటన అప్పట్లో తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది. చేతబడి చేయించాడనే నెపంతో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను పెట్రోల్ పోసి సజీవ దహనం చేయడం సంచలనం రేపింది. ఈ కేసును విచారించిన జగిత్యాల జిల్లా కోర్టు.. తాజాగా ఆరుగురు మహిళలకు జీవితఖైదుతో పాటు రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పును ప్రకటించింది.ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. రాచర్ల పవన్ కుమార్ అనే వ్యక్తి హైదరాబాద్‌లో అల్వాల్‌లో ఉంటూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసేవారు. ఇతనికి విజయ్, జగన్ అనే ఇద్దరు బావమరుదులు. జగిత్యాలకు చెందిన విజయ్.. కొండగట్టుకు సుమారుగా ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో మంజునాథ ఆలయం, కుటీరం నిర్మించుకున్నారు. అయితే విజయ్ తమ్ముడు జగన్ 2020 లో అనారోగ్యంతో చనిపోయారు. దీంతో బావమరిది కుటుంబాన్ని పరామర్శించడం కోసమని.. పవన్ కుమార్, భార్య కృష్ణవేణితో పాటుగా 2020 సంవత్సరం అక్టోబర్ 28వ తేదీ రాత్రి మంజునాథ ఆలయానికి వచ్చారు. అయితే తన భర్తను పవన్ కుమార్ చేతబడి చేయించి చంపించారనే అనుమానంతో జగన్ భార్య సుమలత.. పవన్ కుమార్‌ను అక్కడే ఉన్న ఓ కుటీరంలో బంధించింది. బంధువుల సాయంతో పవన్ కుమార్‌ను బంధించి.. అందరూ కలిసి అతనిపై పెట్రోల్ పోసి నిప్పటించారు. ఈ ఘటనలో పవన్ కుమార్ సజీవ దహనమయ్యారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో అనేక కీలక విషయాలను కనుగొన్నారు. పవన్ కుమార్ సజీవ దహనంలో ఆయన భార్య కృష్ణవేణి కీలకంగా వ్యవహరించినట్లు గుర్తించారు. ప్లాన్ ప్రకారమే పవన్ కుమార్‌ను హత్య చేసినట్లు కనుగొన్నారు. కృష్ణవేణి ఓసారి బంధువుల ఇంటికి వెళ్లినప్పుడు, ఆమె నగలను ఎవరో దొంగిలించారని.. అయితే బావమరిది జగన్ వాటిని దొంగతనం చేశాడని, పవన్ కుమార్ అనుమానంతో అతన్ని తిట్టేవాడని, చంపుతానని బెదిరించేవాడని పోలీసులు తెలిపారు. జగన్ అనారోగ్యంతో చనిపోగా.. పవన్ కుమార్ చేతబడి చేయించటంతో చనిపోయాడని అనుమానం పెంచుకున్నారన్నారు. దీంతో పవన్ కుమార్‌ను చంపాలని.. కృష్ణవేణి, కుటుంబసభ్యులు కలిసి కుట్ర చేసినట్లు పోలీసులు అప్పట్లో వెల్లడించారు.ఈ నేపథ్యంలో పవన్ కుమార్ భార్య కృష్ణవేణితో పాటు మరో ఐదుమంది మహిళలను నిందితులుగా చేరుస్తూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు విచారణలో భాగంగా సాక్ష్యాధారాలు పరిశీలించిన జగిత్యాల మొదటి అదనపు న్యాయమూర్తి.. ఆరుగురు మహిళలకు జీవిత ఖైదుతో పాటుగా పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పును ఇచ్చారు.

# యూరియా పంపిణీపై కీలక నిర్ణయం..



గత వానాకాలంలో యూరియా కష్టాలు చూసిన రైతుల కోసం, రేవంత్ సర్కార్ యాసంగి సీజన్‌లో కీలక నిర్ణయం తీసుకుంది. ఎకరాకు మూడు బస్తాల యూరియా సరఫరా చేయాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. 'ఫెర్టిలైజర్ యాప్' ద్వారా పంపిణీ మొదలుపెట్టినా, డిమాండ్ ఎక్కువ కావడంతో పట్టా పాస్‌పుస్తకం ఆధారంగా రేషన్ పద్ధతిలో అందజేయనున్నారు. దీంతో మధ్యవర్తుల ప్రమేయం తగ్గి, రైతులకు నేరుగా ఎరువులు అందుతాయని ఆశిస్తున్నారు. దీని వల్ల పారదర్శకత కూడా పెరుగుతుందని భావిస్తున్నారు. గత వానాకాలం సీజన్‌లో యూరియా కోసం రైతులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. యూరియా కోసం రైతులు... గంటల తరబడి కిలోమీటర్ల మేర క్యూలో నిల్చుని... పడిగాపులు కాశారు. దీనిపై విపక్షాల నుంచే కాక ప్రజల నుంచి కూడా పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. దీంతో యాసంగి సీజన్ యూరియా పంపిణీ కోసం రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. యూరియా కొరతతో వర్షాకాలంలో ఇబ్బందులు పడిన రైతుల అనుభవాలను దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం... ఈ యాసంగి సీజన్‌లో ఎరువుల పంపిణీ సజావుగా జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో యాసంగి సాగు ప్రారంభమైంది. తెలంగాణ వ్యాప్తంగా అన్నదాతలు... 3.95 లక్షల ఎకరాల్లో వరి, 5.45 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు ప్రారంభించారు. ఈ క్రమంలో తొలి విడత యూరియా పంపిణీ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో యూరియా సరఫరాకు సంబంధించి రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎకరాకు మూడు బస్తాల యూరియా సరఫరా చేయాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. రబీ సీజన్ కోసం కేంద్రం కేటాయించిన 20.10 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులలో 10.40 లక్షల మెట్రిక్ టన్నులు యూరియానే ఉంది. ఈ క్రమంలో యూరియా పంపిణీలో పారదర్శకత పెంచడానికి... అలానే అక్రమాలకు చెక్ పెట్టడం కోసం... ప్రతి రైతుకు ఎకరాకు మూడు బస్తాల చొప్పున యూరియా అందేలా 'ఫెర్టిలైజర్ యాప్'ను వ్యవసాయశాఖ ప్రవేశపెట్టింది. దీని కోసం పైలెట్ ప్రాజెక్ట్‌గా ముందుగా ఐదు జిల్లాల్లో యాప్ ద్వారా యూరియా పంపిణీ ప్రారంభించారు. నల్లగొండ, ఆదిలాబాద్, పెద్దపల్లి, జనగామా, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 82,059 మంది రైతులు ఈ యాప్ ద్వారా 2,01,789 యూరియా బస్తాలను కొనుగోలు చేశారు.మిగతా జిల్లాల్లో కూడా యాప్ బుకింగ్ ద్వారా యూరియా పంపిణీ చేయాలని భావించినా... రైతుల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో, వారి అవసరాలకు అనుగుణంగా పట్టా పాస్‌పుస్తకం ఆధారంగా రేషన్ పద్ధతిలో సరఫరా చేయాలని నిర్ణయించారు. వరితో పాటు మొక్కజొన్న, ఇతర పంటలకు కూడా పంట విస్తీర్ణానికి తగినట్లుగా యూరియా సరఫరా చేయనున్నారు.మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు, అన్ని జిల్లాల్లో కలెక్టర్ల పర్యవేక్షణలో యూరియా సరఫరా జరిగేలా వ్యవసాయశాఖ ఆదేశాలు జారీ చేసింది. గత వానాకాలంలో మాదిరి ఈ సంవత్సరం యూరియా కొరత ఏర్పడకుండా, ఈసారి సరఫరాను మెరుగుపరచడానికి అధికారులు ముందు నుంచే రేషన్ పద్ధతిని అమలు చేస్తున్నారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికీ సరిపడా యూరియా అందుబాటులో ఉంటుందని అధికారులు భరోసా ఇస్తున్నారు.యాప్ ద్వారా పంపిణీ చేయడం వల్ల మధ్యవర్తుల ప్రమేయం తగ్గి, రైతులకు నేరుగా ఎరువులు అందుతాయని ఆశిస్తున్నారు. ఈ కొత్త విధానం వల్ల ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, రైతులు ఇబ్బందులు పడకుండా పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

# హిందువుగా పుట్టా హిందువుగా చస్తా..



ప్రముఖ యూట్యూబర్ అన్వేష్ చిక్కుల్లో పడ్డారు. హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ యూట్యూబర్ అన్వేష్ మీద కేసులు నమోదవుతున్నాయి. యాక్టర్ శివాజీ వ్యాఖ్యలతో పాటు, ప్రవచనకర్తల వ్యాఖ్యల గురించి స్పందిస్తూ.. అన్వేష్ హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పంజాగుట్ట, ఖమ్మంలో అన్వేష్ మీద పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల ఆధారంగా ఆయనపై కేసులు కూడా నమోదు చేస్తున్నారు. అలాగే అన్వేష్ యూట్యూబ్ ఛానెల్‌ను ఫాలో అయ్యే సబ్‌స్క్రైబర్లు కూడా అన్‌ఫాలో అవుతున్నారు. దీంతో సబ్‌స్క్రైబర్ల సంఖ్య తగ్గుతోంది. ఈ క్రమంలోనే కొంతమంది తన మతం మార్చేందుకు ప్రయత్నిస్తున్నారంటూ వీడియో విడుదల చేయటం ఆసక్తికరంగా మారింది. ప్రముఖ యూట్యూబర్ నా అన్వేషణ అన్వేష్ ప్రస్తుతం వివాదాల్లో చిక్కుకున్నారు. హిందూ దేవతల గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అన్వేష్ మీద తెలుగు రాష్ట్రాలలో కేసులు నమోదవుతున్నాయి. ఈ క్రమంలోనే వివిధ పరిణామాలపై అన్వేష్ తాజాగా వీడియో విడుదల చేశారు. 2025 ఏడాదిలో తనకు ఎదురైన అనుభవాల గురించి అందులో వివరంగా చెప్పుకొచ్చారు. "2025లో నాకు నా నోటిదూలతో సుఖాల కంటే కష్టాలే ఎక్కువగా ఉన్నాయి. నా జీవితంలోసినిమాల కంటే ఎక్కువ ట్విస్టులు ఉన్నాయి. రాజకీయాలు, అరెస్టులు, కేసులు, ఇలా చాలా జరిగాయి. నా అన్వేషణ యూట్యూబ్ ఛానెల్‌తో నాకు 85 వేల డాలర్లు వచ్చాయి. అంటే రూ.80 లక్షలు ఈ సంవత్సరంలో వచ్చాయి. ప్రపంచ యాత్రికుడు ఛానెల్ ద్వారా రూ.60 లక్షలు వచ్చాయి. మొత్తంగా 2025లో నాకు రూ.1.40 కోటి ఆదాయం వచ్చింది. ఇందులో 40 లక్షల రూపాయలు నేను దానధర్మల కింద ఖర్చు పెట్టేశాను. బెట్టింగ్ బాధితులకు ఇలా దానధర్మాలు చేశాను.జనవరిలో బహ్రెయిన్ వెళ్లాను. అయితే నీ జాతకం బాలేదని, జాగ్రత్తగా ఉండమని అమ్మ ఫోన్ చేసి చెప్పింది. నేను పట్టించుకోలేదు. బహ్రెయిన్‌లో మీట్ అప్ పెడితే.. వంద మంది వస్తారనుకుంటే 3 వేల మంది వచ్చారు. రచ్చ, రచ్చ జరిగింది.. ఏవేవో జరిగాయి. ఓ పోలీస్ నన్ను కాపాడాడు. దేవుడే నన్ను కాపాడాడని అనుకున్నా బహ్రెయిన్ నుంచి ఇరాన్ వెళ్లా. అక్కడ రతన్ టాటా మతం గురించి చెప్పా. వారి దేవుడి గురించి చెప్పే క్రమంలో క్రైస్తవ, ఇస్లాం మతాల గురించి చెప్పా. దీంతో వారి మనోభావాలు దెబ్బతిని.. వారి నుంచి ఒత్తిడి రావటం మొదలైంది. అక్కడి నుంచి అజర్ బైజాన్ వెళ్లా. అక్కడి స్థితిగతులు చెప్పా. అక్కడినుంచి మెసిడోనియా వెళ్లా.. అలెగ్జాండర్, మదర్ థెరిస్సా గొప్పతనం గురించి చెప్పా. మదర్ థెరిస్సా గొప్పతనం గురించి చెప్తే కొంతమంది తిట్టారు. అక్కడి నుంచి ఆల్బేనియా వెళ్లా. ఆ తర్వాత సజ్జనార్ గారి ట్వీట్లు చూసి ఆన్‌లైన్ బెట్టింగ్ మీద పోరాటం మొదలుపెట్టా. 2024లో బెట్టింగ్ మీద పోరాడిన అనుభవంతో.. ఈసారి ఆన్‌లైన్ బెట్టింగ్ ప్రమోట్ చేసిన నటులు, యూట్యూబర్లు, క్రికెటర్ల మీద వీడియోలు చేశా. చివరకు ప్రభుత్వంపైనా పోరాటం చేశా. మెట్రోల వంటి చోట్ల బెట్టింగ్ యాడ్స్ మీద వీడియోలు చేశా. అక్కడే దెబ్బతిన్నా. సుమోటో కేసులు వంటివి పడ్డాయి. దీంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నోరెత్తకూడదని తెలిసింది. అయితే బెట్టింగ్ గురించి వీడియోలు చేసే సమయంలో..కొంతమంది బాధితులతో మాట్లాడా. అలాగే వృద్ధ దంపతులతో మాట్లాడా. వారి బాధలు విని వారికి రూ.2 లక్షలు ఇచ్చా. అలా మొత్తం 80 రోజులు వీడియోలు చేశా. వచ్చిన డబ్బులను డొనేట్ చేశా.నేను భారతీయ పౌరసత్వం మార్చుకోలేదు. ట్యాక్స్ పేయర్‌గా అడిగే హక్కు నాకు ఉంది. ఆ తర్వాత ఆఫ్రికా వెళ్లా. అక్కడ బెట్టింగ్ యాప్‌లు నడిపేవారు దాడి చేశారు. తప్పించుకున్నా. ఎంబసీ చేరుకుని వీడియోలు చేశా. ఆ తర్వాత ప్రభుత్వం ఆన్‌లైన్ బెట్టింగ్ ప్రమోషన్ బ్యాన్ చేసింది. కొన్ని వేల కోట్లు భారతదేశం నుంచి తరలిపోతోందనే ఉద్దేశంతోనే నేను పోరాడా. దానికి న్యాయం జరిగింది. బెట్టింగ్ ఆడొద్దు అని ఒక వీడియో చేస్తే సరిపోదని.. 80 రోజులు వీడియోలు చేశా. వచ్చిన డబ్బులన్నీ బాధితులకే పంచి పెట్టా. ఆ తర్వాత మహాభారతం శ్లోకాలను ఏఐ వాడుకుని చెప్పా. మధ్యాహ్నం ఒంటి పూట భోజనం చేస్తూ.. 60 రోజులు ఐదు దేశాలు ట్రావెలింగ్ చేస్తూనే మహాభారతం వీడియోలు చేశా. మహాభారతం చెప్పడం వలన రూ.2 లక్షలు డబ్బులు వచ్చాయి.మహాభారతం అయ్యాక రామాయణం, భాగవతం చెప్దామని అనుకున్నా. ఆ తర్వాత కంబోడియా వెళ్లా. సోమాలియా, సౌత్ సూడాన్ దేశాల్లో మతం మత్తులో దారుణాలు చేస్తున్నారని వీడియోలు చేశా.సుఖంగా ఉన్న ప్రాణం నాది. చెప్పే క్రమంలో కష్టాలు ఎదురయ్యాయి. జింబాబ్వే దేశం గురించి చెప్పినప్పుడు వైసీపీ వాళ్లు తిట్టారు. నారా లోకేష్, టీడీపీ వాళ్లు పొగిడారు. సౌతాఫ్రికా వెళ్లిన తర్వాత వైఎస్ జగన్ మూడు రాజధానుల గురించి చెప్తే టీడీపీ వాళ్లు తిట్టారు. వైసీపీ వాళ్లు పొగిడారు.ప్రపంచ యాత్రికుడిగా ఉండేది చెప్పాలి. అది నా వృత్తి ధర్మం. నేను హిందువుగా పుట్టా. హిందువుగా చస్తా. కానీ కొంతమంది నా మతం మార్చడానికి ప్రయత్నిస్తున్నారు. హిందూ మతం నుంచి వెలివేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అది ఎందుకు చేస్తున్నారో వారికి, ఆ దేవుడికే తెలియాలి. 2026 అనేది నాకు చాలా విలువైంది. 2025 నాకు చాలా నేర్పించింది. గాయమైనప్పుడు మందేసి నయం చేసుకోవాలి కానీ.. గాయం చేసిన బాణాల గురించి ఆలోచించకూడదని తెలిసింది. డబ్బు, ఫాలోవర్లు, ప్రమోషన్లు, సబ్‌స్క్రైబర్లు నాకు అవసరం లేదు. న్యాయం, ధర్మంతో ముందుకెళ్తా.. 2026లో మీ నోటితోనే శెభాష్ అనిపించుకుంటా. 18 గంటలు పనిచేస్తా.. లేకపోతే చెప్పు తీసుకుని కొట్టండి. రేపటి నుంచి రామాయణం ప్రారంభిస్తున్నా." అంటూ అన్వేష్ చెప్పుకొచ్చారు.

# 60 మార్కులకే మ్యాథ్స్ పరీక్ష..

ఇంటర్ విద్యార్థులకు అందునా గణితం సబ్జెక్ట్ ఉన్న వారికి తెలంగాణ బోర్డు గుడ్ న్యూస్ చెప్పింది. ఇకపై మ్యాథ్స్ పరీక్ష 75 మార్కులకు బదులు 60 మార్కులకే.. అది కూడా థియరీ ఉంటుంది. మిగిలిన 15 మార్కులు ఇంటర్నల్స్‌గా వస్తాయి. ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు వేర్వేరు పేపర్లు, సిలబస్ రానుంది. కఠినమైన చాప్టర్లను మార్చి, విద్యార్థుల భారాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మార్పులు 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలులోకి వస్తాయి. మన సమాజంలో చాలా మంది విద్యార్థులుకు లెక్కల సబ్జెక్ట్ అంటేనే భయం. చదవకుండానే... అర్థం చేసుకోకుండానే ఫెయిల్ అవుతామని భయపడతారు. ప్రతి ఏటా పది, ఇంటర్ తరగతుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అవుతోంది కూడా మ్యాథ్స్ సబ్జెక్ట్‌లోనే. మ్యాథ్స్ పరీక్ష అంటేనే మరీ ముఖ్యంగా ఇంటర్ విద్యార్థులు భయంతో వణికిపోతుంటారు. ఈ పరిస్థితిలో మార్పు తెచ్చేందుకు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం వచ్చే సంవత్సరం నుంచి ఇంటర్ విద్యార్థులకు కేవలం 60 మార్కులకే మ్యాథ్స్ పరీక్ష నిర్వహించబోతున్నారు. 2026-2027 విద్యా సంవత్సరం నుంచి ఇది అమలు కాబోతుంది. తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు... విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి, భారాన్ని తగ్గించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. మ్యాథమెటిక్స్ పరీక్షా సిలబస్, విధానంలోనూ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటి వరకు మ్యాథ్స్ పేపర్ అంటే 75 మార్కులకు రాత పరీక్ష ఉంది. వచ్చే ఏడాది నుంచి ఈ విధానం మారనుంది. మ్యాథ్స్ పరీక్ష కోసం... సీబీఎస్ఈ మాదిరి మన దగ్గర కూడా ఇంటర్నల్ మార్కుల విధానాన్ని తీసుకురావాలని బోర్డు నిర్ణయించింది. ప్రస్తుతం ఇంటర్‌లో మ్యాథ్స్‌ఏ, మ్యాథ్స్‌బీ రెండు పేపర్లకు చెరో 75 మార్కుల చొప్పున మొత్తం 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తున్నారు. అయితే వచ్చే విద్యా సంవత్సరం నుంచి మాత్రం తెలంగాణలో ఇంటర్ మ్యాథ్స్ పరీక్ష కేవలం 60 మార్కులకే జరగనుంది. ఇది కూడా థియరీ పార్ట్. మిగిలిన 15 మార్కులను 'ఇంటర్నల్స్'కు కేటాయించనున్నారు. విద్యార్థి సామర్థ్యం, ప్రాజెక్టులు, అటెండెన్స్ వంటి అంశాల ఆధారంగా ఇంటర్నల్స్‌లో ఈ 15 మార్కులు వేస్తారు.






# 'కింగ్ 100'..



ఎన్నో గుర్తుండిపోయే పాత్రలతో ప్రేక్షకుల మనసులు గెలుచుకున్న మన్మథుడు కింగ్ అక్కినేని నాగార్జున తన కెరీర్ లో మైలురాయి 100వ సినిమాకి చేరువయ్యారు. 'కింగ్ 100' అనే వర్కింగ్ టైటిల్ తో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ఈ చిత్రాన్ని ప్రారంభించారు. రా. కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం;లో ముగ్గురు హీరోయిన్లు ఉంటారని టాక్ వినిపిస్తోంది. డిసెంబర్ 31న శిర్డీ సాయిబాబాని దర్శించుకున్న నాగ్.. తన నూరవ సినిమాకి సంబంధించిన అప్డేట్ ను పంచుకున్నారు. కింగ్ అక్కినేని నాగార్జున గత మూడున్నర దశాబ్దాలుగా సినీ అభిమానులను అలరిస్తున్నారు. విభిన్నమైన సినిమాలు, విభిన్నమైన పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. మారుతున్న ట్రెండ్కు అనుగుణంగా తనను తాను అప్‌డేట్ చేసుకుంటూ.. న్యూ ఏజ్ ఫిలిం మేకర్స్, కొత్త కథలతో ముందుకు సాగుతూ తన స్టార్‌డమ్‌ను నిలబెట్టుకున్నారు. నటుడిగానే కాదు, నిర్మాతగా కూడా ఇండస్ట్రీకి సేవలు అందిస్తున్నారు. టాలీవుడ్ నాలుగు పిల్లర్స్ లో ఒకరిగా నిలిచిన నాగ్.. తన కెరీర్ లో మైలురాయి 100వ సినిమాకి చేరువయ్యారు.నాగార్జున 100వ సినిమాని ప్రస్తుతానికి 'కింగ్ 100' పేరుతో పిలుచుకుంటున్నారు. అదే వర్కింగ్ టైటిల్ తో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కోలీవుడ్ డైరెక్టర్ రా. కార్తీక్ దర్శకత్వంలో ఈ ప్రతిష్టాత్మక చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది పవర్ ఫుల్ యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్ కలబోసిన సినిమా అని నాగార్జున గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇప్పటి వరకూ నాగ్ చేసిన సినిమాలన్నిటికంటే ఇది ప్రత్యేకంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నారని సమాచారం. కథ, ట్రీట్మెంట్, క్యారెక్టర్స్.. అన్నీ కొత్తగా ఉంటాయని, అందర్నీ ఆశ్చర్యపరిచేలా ఈ ప్రాజెక్ట్ ఉండబోతుందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నాగార్జున తాజాగా ఈ సినిమాకి సంబంధించిన అప్డేట్ అందించారు. నాగార్జున బుధవారం శిర్డీ సాయిబాబాను దర్శించుకున్నారు. సాయిబాబా సమాధిని దర్శించుకుని, గురుస్థాన్, ద్వారకామాయి ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. సాయిబాబా సంస్థాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి గోరక్ష గడిల్కర్ నాగార్జునకి శాలువా కప్పి సాయిబాబా విగ్రహం అందజేశారు. ఆయనతో పాటుగా 'శిరిడి సాయి' నిర్మాత మహేందర్ రెడ్డి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో తన 100వ సినిమా షూటింగ్ జరుగుతుందని తెలిపారు. "శిర్డీ సాయిబాబా దర్శనానికి వచ్చి చాలా రోజులైంది. నన్ను రమ్మని బాబా పిలిచారు. నాలుగైదు రోజులుగా కలలోకి వస్తున్నారు. అందుకే బాబాని చూడటానికి వచ్చాను. చాలా సంతోషంగా ఉంది. మనసుకి హాయిగా ఉంది. కొత్త సంవత్సరంలో నా కొత్త సినిమా మొదలవుతుంది. అది నా 100వ సినిమా, నేను ఎంతో ఎగ్జైటెడ్ గా ఉన్నాను. అది నాకు బిగ్ మైల్ స్టోన్ మూవీ. నన్ను అభిమానించే వారందరికీ గుర్తుండిపోతుంది. 2026లో స్టార్ట్ అవుతుంది" అని నాగార్జున చెప్పారు.'కింగ్ 100' సినిమాలో కథ ప్రకారం మూడు కథానాయిక పాత్రలు ఉంటాయని టాక్ వినిపిస్తోంది. అందులో సీనియర్ నటి టబు, స్వీటీ అనుష్క శెట్టి, సుస్మితా భట్ లను హీరోయిన్లుగా ఎంపిక చేశారని చాలా రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నాగార్జున స్వయంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీనికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తారని సమాచారం.

# నేను తమన్.. ఇదే నా ఐడీ..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' ట్రైలర్ 2.0 తాజాగా విడుదలై భారీ స్పందన తెచ్చుకుంది. హారర్, కామెడీ, యాక్షన్ ఎలిమెంట్స్‌తో రూపొందిన ఈ ట్రైలర్‌కు తమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ హైలైట్‌గా నిలిచింది. ఇదిలా ఉండగా ట్రైలర్ రిలీజ్ సందర్భంగా బాలీవుడ్ ట్రేడ్ అనలిస్ట్ తరణ్ ఆదర్శ్ చేసిన ట్వీట్‌లో తమన్ పేరు ప్రస్తావించకపోవడం చర్చకు దారి తీసింది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న అప్‌కమింగ్ మూవీ ' ది రాజా సాబ్ 'పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రభాస్ కెరీర్‌లో తొలిసారిగా హారర్ కామెడీ జానర్‌లో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే అభిమానుల్లో భారీ క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న వరల్డ్‌వైడ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ 2.0ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. దాదాపు 3 నిమిషాల 11 సెకన్ల నిడివితో వచ్చిన ఈ ట్రైలర్, గతంలో విడుదలైన ట్రైలర్‌ను మించి ఉందన్న టాక్ వినిపిస్తోంది. రొమాన్స్, కామెడీ, హారర్, ఫ్యామిలీ డ్రామా ఎలిమెంట్స్ అన్నింటినీ సమపాళ్లలో మిక్స్ చేస్తూ ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించారు. ట్రైలర్ ప్రారంభం నుంచే మిస్టీరియస్ వాతావరణంతో కథలోకి లాగేస్తుంది. చీకటి లొకేషన్లు, భయాన్ని కలిగించే విజువల్స్, ఊహించని ట్విస్టులు హారర్ టోన్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేశాయి. అదే సమయంలో ప్రభాస్‌కు సంబంధించిన పవర్‌ఫుల్ ఎంట్రీలు, యాక్షన్ సన్నివేశాలు మాస్ ప్రేక్షకులకు పండుగలా మారాయి. ప్రభాస్ ఈ సినిమాలో ఇప్పటివరకు కనిపించని కొత్త లుక్‌లో కనిపించడం మరో హైలైట్‌గా నిలిచింది. ఆయన బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ముఖ్యంగా హారర్ సీన్స్‌లోని ఇంటెన్సిటీ, యాక్షన్ ఎపిసోడ్స్‌లో కనిపించే స్కేల్ ఈ సినిమాను పాన్ ఇండియా రేంజ్‌లో నిలబెడుతుందన్న సంకేతాలు ట్రైలర్ ద్వారానే స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇక ఈ ట్రైలర్ 2.0కి సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గతంలో రాజా సాబ్ ఫస్ట్ సింగిల్, తొలి ట్రైలర్ సమయంలో తమన్‌పై విమర్శలు వచ్చినా, ఈసారి మాత్రం ఆర్ఆర్‌తో అదరగొట్టాడని అభిమానులు చెబుతున్నారు. హారర్ టోన్‌కు తగ్గట్టుగా మ్యూజిక్, మాస్ సీన్స్‌కు పవర్ ఇచ్చే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే ఇదే ట్రైలర్ 2.0 కారణంగా ఇప్పుడు ఓ చిన్న వివాదం కూడా తెరపైకి వచ్చింది. బాలీవుడ్ ట్రేడ్ అనలిస్ట్ తరణ్ ఆదర్శ్ రాజా సాబ్ ట్రైలర్ 2.0 విడుదలైన సందర్భంగా సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. అయితే ఆ ట్వీట్‌లో సినిమా సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ పేరు ప్రస్తావించకపోవడం గమనార్హం. దీంతో కొందరు తమన్ అభిమానులు దీనిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తరణ్ ఆదర్శ్‌ను సోషల్ మీడియాలో ప్రశ్నించారు. ఈ విషయం కాస్త వైరల్ కావడంతో చివరికి స్వయంగా తమన్ ఈ చర్చలోకి ఎంట్రీ ఇచ్చారు.

# 'కల్కి 2' షూటింగ్‌కి రంగం సిద్ధం!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన 'కల్కి 2898-ూణ' బాక్సాఫీస్ వద్ద వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించి సెన్సేషన్ సృష్టించింది. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'కల్కి 2'పై అంచనాలు భారీగా పెరిగాయి. తాజా సమాచారం ప్రకారం ఫిబ్రవరి నుంచి కల్కి 2 షూటింగ్ ప్రారంభం కానుంది. కమల్ హాసన్ వర్సెస్ ప్రభాస్ మధ్య కీలక యుద్ధ సన్నివేశాలు ప్రధాన ఆకర్షణగా ఉండనున్నాయి. ఇదిలా ఉండగా, సీక్వెల్ నుంచి దీపికా పదుకొణెను తప్పించి ఆమె స్థానంలో అనుష్క శెట్టి, ప్రియాంక చోప్రా, సాయిపల్లవిలో ఎవరో ఒకరిని తీసుకునే ఆలోచనలో టీమ్ ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ , దర్శకుడు నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో తెరకెక్కిన విజువల్ వండర్ 'కల్కి 2898 ఏడీ' ఇండియన్ సినిమాను కొత్త స్థాయికి తీసుకెళ్లిన చిత్రం గా నిలిచింది. 2024 జూన్‌లో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టిస్తూ ప్రపంచవ్యాప్తంగా వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్‌ను మేళవించిన కథనం, హాలీవుడ్ స్థాయి విజువల్స్, భారీ స్టార్ క్యాస్ట్ ఈ సినిమాను ప్రత్యేకంగా నిలబెట్టాయి. ప్రభాస్‌తో పాటు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె కీలక పాత్రల్లో నటించగా, విజయ్ దేవరకొండ, దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్ వంటి స్టార్లు గెస్ట్ అప్పీరెన్స్‌లతో మెరిశారు. ఈ చిత్రం ప్రభాస్ గ్లోబల్ స్టామినాను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పిందని ట్రేడ్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పుడు ఈ బ్లాక్‌బస్టర్‌కు సీక్వెల్‌గా రాబోతున్న 'కల్కి పార్ట్‌ఉ2'పై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. మొదటి భాగం ముగిసిన విధానం చూసిన ప్రేక్షకులు రెండో భాగం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం, వచ్చే ఏడాది ఫిబ్రవరి నెల నుంచి కల్కి 2 షూటింగ్ ప్రారంభం కానుందని టాక్. ముఖ్యంగా ఈ పార్ట్‌లో కమల్ హాసన్ వర్సెస్ ప్రభాస్ మధ్య జరిగే యుద్ధం కీలకంగా ఉండబోతుందని ఫిలింనగర్ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఎపిక్ వార్ సీక్వెన్స్ కోసం దర్శకుడు నాగ్ అశ్విన్ భారీ షెడ్యూల్‌ను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా సెట్లు, విజువల్ ఎఫెక్ట్స్‌పై భారీగా ఖర్చు చేయనున్నారని సమాచారం. ప్రస్తుతం ప్రభాస్ వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ముందుగా ఆయన నటించిన 'ది రాజా సాబ్' సినిమా సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదలకు సిద్ధమవుతోంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హారర్ కామెడీపై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. రాజా సాబ్ విడుదలైన వెంటనే ప్రభాస్ కల్కి 2 షూటింగ్‌లో పాల్గొనేలా షెడ్యూల్ సిద్ధమవుతున్నట్లు టాక్. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్' షూటింగ్‌లో ఉన్న ప్రభాస్, కల్కి 2 ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని స్పిరిట్‌కు కొద్ది రోజుల బ్రేక్ ఇచ్చి నాగ్ అశ్విన్ సెట్స్‌లో అడుగుపెట్టనున్నారని సమాచారం. దీనికి సందీప్ రెడ్డి వంగా కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది.ఇదిలా ఉండగా, కల్కి 2కి సంబంధించిన హీరోయిన్ అంశం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. మొదటి భాగంలో కీలక పాత్రలో నటించిన దీపికా పదుకొణెను సీక్వెల్ నుంచి తప్పిస్తున్నట్లు నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ ప్రకటించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల తల్లి అయిన దీపిక, షూటింగ్ డేట్స్ విషయంలో కఠినమైన షరతులు విధించడంతో నిర్మాతలు ఈ నిర్ణయం తీసుకున్నారన్న ప్రచారం సాగుతోంది. అంతేకాదు ఇప్పటికే 'స్పిరిట్' ప్రాజెక్ట్ నుంచి కూడా దీపిక వైదొలగిన నేపథ్యంలో, ఇప్పుడు కల్కి 2 నుంచి ఆమె తొలగింపుపై చర్చ జోరుగా సాగుతోంది. దీపిక ప్లేస్‌లో ఎవరు వస్తారన్నదే ప్రస్తుతం సినీ వర్గాల్లో ప్రధాన చర్చ. ఈ పాత్ర కోసం అనుష్క శెట్టి, ప్రియాంక చోప్రా, సాయిపల్లవి పేర్లు వినిపిస్తున్నాయి. హీరోయిన్ విషయమై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని టాక్. మొత్తంగా చూస్తే కల్కి 2 అప్‌డేట్స్ డార్లింగ్ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పించేలా ఉన్నాయని చెప్పొచ్చు.

# రూ.90 కోట్లు నష్టం..



రణవీర్ సింగ్ హీరోగా వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టిస్తోంది. 2025లో రూ.1000 కోట్ల మార్కును దాటిన ఏకైక భారతీయ చిత్రంగా నిలిచి, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతోంది. అయితే ప్రపంచవ్యాప్తంగా వసూళ్ల వర్షం కురుస్తున్నా, ఒక కీలక మార్కెట్‌లో మాత్రం ఎదురు దెబ్బ తగిలింది. దాని వల్ల డిస్ట్రిబ్యూటర్లకి భారీ నష్టం వాటిల్లింది. ఆ నష్టానికి గల అసలు కారణమేంటో తెలియాలంటే ఈ కథనం చదవాల్సిందే. 2025లో అత్యధిక కలెక్షన్స్ సాధించిన సినిమా 'ధురంధర్'. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ, ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసింది. పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్, ఈ ఏడాది చివర్లో భారతీయ సినిమాకు ఒక భారీ ముగింపునిచ్చింది. ఈ ఏడాది రూ.1000 కోట్ల క్లబ్ లో చేరిన ఏకైక ఇండియన్ సినిమాగా రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం భారతదేశంలోనే కాకుండా యూరప్, నార్త్ అమెరికా వంటి దేశాల్లో కూడా ఈ సినిమాకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. అయితే భారీ సక్సెస్ సాధించిన ఈ సినిమాకి ఒక్క చోట మాత్రం నష్టాలు వచ్చాయని తెలుస్తోంది.'ఉరి' ఫేమ్ ఆదిత్య ధర్ దర్శకత్వంలో 'ధురంధర్' సినిమా తెరకెక్కింది. ఇందులో రణవీర్ సింగ్ హీరోగా నటించగా.. మాధవన్, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్, సారా అర్జున్ కీలక పాత్రలు పోషించారు. యదార్థ సంఘటనల ఆధారంగా, ఇంటెలిజెన్స్ ఏజెన్సీల చుట్టూ తిరిగే పవర్ ఫుల్ స్టోరీతో ఈ చిత్రాన్ని రూపొందించారు. డిసెంబర్ 5న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రానికి మొదటి రెండు రోజులు పెద్దగా వసూళ్లు రాలేదు. కానీ మూడో రోజు నుంచి అనూహ్యంగా పుంజుకుంది. హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్, గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో బాక్సాఫీస్‌ను షేక్ చేయడం మొదలుపెట్టింది. కలెక్షన్ల సునామీ సృష్టించింది. ఇక అసలు విషయానికొస్తే, 'ధురంధర్' చిత్రం భారత్‌తో సహా అనేక దేశాల్లో విడుదలైంది. వెయ్యి కోట్లు దాటినప్పటికీ, గల్ఫ్ దేశాల్లో మాత్రం ఈ సినిమాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పశ్చిమాసియాలోని బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాల్లో ఈ సినిమాపై నిషేధం విధించారు. దీంతో గల్ఫ్ మార్కెట్‌లో నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. దాదాపు రూ.90 కోట్లు నష్టం వాటిల్లినట్లు ఓవర్ సీస్ డిస్ట్రిబ్యూటర్ ప్రణబ్ కపాడియా వెల్లడించారు. యాక్షన్ చిత్రాలకు గల్ఫ్ మార్కెట్ లో మంచి ఆదరణ ఉంటుంది. గతంలోనే అనేక భారతీయ చిత్రాలు అక్కడ అనూహ్యమైన వసూళ్లు రాబట్టాయి. అందుకే 'ధురంధర్' చిత్రాన్ని భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కానీ కథాంశంపై అభ్యంతరాలు వ్యక్తం అవ్వడంతో సినిమాని బ్యాన్ చేశారు. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా సన్నివేశాలు ఉండటంతో ఆయా దేశాలు సినిమాని నిషేదించినట్లుగా వార్తలు వచ్చాయి. అయినప్పటికీ గల్ఫ్ లో విడుదల చేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించలేదని, అక్కడ విడుదల కాకపోవడంతో సుమారు రూ.90 కోట్లు నష్టపోయామని, కానీ ఈ విషయంలో ఏమీ మాట్లాడలేమని, అందరి మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత తమపై ఉంటుందని ప్రణబ్ కపాడియా పేర్కొన్నారు. గల్ఫ్‌లో ఎదురుదెబ్బ తగిలినప్పటికీ మిగతా ఏరియాలలో 'ధురంధర్' హవా కొనసాగుతూనే ఉంది. ఇప్పటివరకు ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ. 1100 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. న్యూ ఇయర్ లో మరిన్ని కలెక్షన్ రావడం ఖాయమని అంటున్నారు.

# మోడ్రన్ డ్రెస్, చేతిలో గన్..



రాకింగ్ స్టార్ యశ్ హీరోగా, గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'పై అంచనాలు భారీగా ఉన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి నయనతార ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. 'గంగ' పాత్రలో మోడ్రన్ డ్రెస్సులో గన్ పట్టుకుని పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్న నయన్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో కియారా అద్వానీ, హుమా ఖురేషి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా తెరకెక్కుతున్న భారీ చిత్రం ' టాక్సిక్ : ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' ఇప్పటికే ఇండియన్ సినీ వర్గాల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'కేజీఎఫ్' సిరీస్‌తో పాన్ ఇండియా స్థాయిలో స్టార్‌డమ్ అందుకున్న యశ్ చాలా గ్యాప్ తర్వాత చేస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సాధారణ మాస్ ఎంటర్‌టైనర్‌కు భిన్నంగా ఒక సాలిడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతోంది. "పిల్లల కోసం కథలు ఎన్నో వచ్చాయౌ ఇది పెద్దలకు సందేశం ఇచ్చే కథ" అని యశ్ స్వయంగా చెప్పడం ఈ సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచింది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా సాగుతుండగా ఉగాది పండుగ పురస్కరించుకుని 2026 మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన నయనతార ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో నయనతార 'గంగ' అనే పాత్రలో కనిపించనున్నారు. ఒక భారీ క్యాసినో బ్యాక్‌డ్రాప్‌లో, మోడ్రన్ డ్రెస్సులో, చేతిలో గన్ పట్టుకుని, కళ్లలో తీక్షణతతో ఆమె కనిపిస్తున్న లుక్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇప్పటివరకు నయనతార చేసిన పాత్రలకు భిన్నంగా, పవర్‌ఫుల్, డేంజరస్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌గా గంగ పాత్రను డిజైన్ చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పోస్టర్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో ఫ్యాన్స్ నుంచి ప్రశంసల వర్షం కురిసింది. "లేడీ సూపర్ స్టార్ మరోసారి పవర్ చూపించింది", "టాక్సిక్‌లో నయన్ స్టన్నింగ్ లుక్" అంటూ కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. "నయనతార స్టార్‌డమ్ గురించి అందరికీ తెలిసిందే. కానీ 'టాక్సిక్'లో ఆమె నటనలోని మరో కొత్త కోణాన్ని ప్రేక్షకులు చూడబోతున్నారు. షూటింగ్ జరుగుతున్న కొద్దీ గంగ పాత్ర ఆత్మకు, నయనతార వ్యక్తిత్వానికి చాలా దగ్గరి పోలికలు ఉన్నాయని నేను గమనించాను" అంటూ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ చెప్పడాన్ని బట్టి చూస్తే గంగ పాత్ర ఎంత కీలకంగా ఉండబోతోందో అర్థమవుతోంది. ఈ చిత్రంలో నయనతారతో పాటు మరికొందరు స్టార్ హీరోయిన్లు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ 'నాడియా' అనే పాత్రలో కనిపించనుండగా, హుమా ఖురేషి 'ఎలిజబెత్' పాత్రలో మెరవనున్నారు. ఇప్పటికే వీరిద్దరి ఫస్ట్ లుక్ పోస్టర్లు విడుదలై మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఈ మూవీలో 'కాంతార' బ్యూటీ రుక్మిణి వసంత్ కూడా కీలక పాత్రలో నటిస్తోంది. అందరు హీరోయిన్‌లకు సమాన ప్రాధాన్యం ఉన్న కథగా 'టాక్సిక్' రూపొందుతోందన్న విషయం ఈ లుక్స్‌తో మరింత స్పష్టమైంది.టెక్నికల్‌గా కూడా 'టాక్సిక్' ఓ భారీ ప్రాజెక్ట్. ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా, ఆయన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ప్రధాన బలంగా నిలవనుందని అంచనాలు ఉన్నాయి.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com